# బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- అచ్చంపేట ప్రజాసేవకే నా జీవితం అంకితం
- దాడులకు బయపడేదే లేదు
- ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



లింగాల : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు

లింగాల, నవంబర్ 23 : అన్ని వర్గాల సంక్షేమానికి కోరుతూ దశాబ్ద కాలం పాటు పాలన సాగించిన బీఆర్ఎస్‌ను మరో సారి ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. అచ్చంపేట ప్రజాసేవకే నా జీవితం అంకితం అని, నా ఊపిరున్నంత వరకు అచ్చంపేటకు సేవకు చేస్తానని ప్రకటించారు. గురువారం గువ్వల మండలంలోని మానాజీపేట, వల్లభాపూర్, రాంపూర్, బాకారం, కోమటికుంట, దత్తారం, జీలుగుపల్లి, జీలుగుపల్లితండా, అంబట్‌పల్లి తదితర గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నిర్వహించిన రోడ్‌షోలలో మాట్లాడుతూ గులాబీ జెండాను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తుందని ఎవరు ఎన్ని ప్రయాత్నాలు చేసిన రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంలో తమతో పాటు పార్టీశ్రేణులపై సైతం దాడులకు దిగుతుందని, ఇలాంటి దాడులకు భయపడేది లేదని అన్నారు. దాడులకు పాల్పడుతున్న పార్టీలకు ఓటర్లే తమ ఓటు హక్కుతో తగిన గుణపాఠం చెప్పడానికి సమయం ఆసన్నమైందన్నారు. సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ఇప్పుడు అమలు చేస్తున్న పథకాలే కాక మరిన్నీ సంక్షేమ పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు. లింగాల మండలంలో అన్ని గ్రామాలకు సాగు నీరు అందించడానికి రాబోవు కాలంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతామని అన్నారు. ఎన్నికల సమయంలో సభలను నిర్వహిస్తుండగా సభలను అంతరాయం కల్గించడానికి అమాయకులను ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. ఒక్క పూట చుట్టంగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ తమకు ఒక్క చాన్సు ఇవ్వండని చెప్పడం విడ్డూరంగా ఉందని, యాభై యేండ్లు అధికారంలో ఉన్న పార్టీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోగా మళ్లీ ఒక సారి అవకాశం ఇవ్వమనడం శోచనీయమన్నారు. ఆయా గ్రామాలకు ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధీర్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తిరుపతయ్య, జిల్లా నాయకులు కేటీ తిరుపతయ్య, సర్పంచులు రవిశంకర్, పర్వతాలు, శేషయ్య, పద్మమ్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజుగౌడ్, వెంకటగిరి, హన్మంతునాయక్‌తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు

ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి ఆయా గ్రామాలకు వచ్చిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాంపూర్‌కు చెందిన సర్పంచ్ బాలకిష్టమ్మతోపాటు పలువురు వార్డు మెంబర్లు అదే విధంగా జీలుగుపల్లి, జీలుగుపల్లితండాకు చెందిన యువకులు పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్

- సీఎం కేసీఆర్‌తోనే సుపరిపాలన
- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి



తాడూరు : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తాడూరు, నవంబర్ 23 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు పట్టణాలు ఎంతో అభివృద్ధి సాధించాయని, అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్‌గా నిలిచిందని నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాపగల్, సిర్సవాడ, భలాన్‌పల్లి, ఐతోల్, గోవిందాయిపల్లి, ఎట్టిధర్‌పల్లి, అంతారం, నాగుదేవ్‌పల్లితో పాటు తాడూరు మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డితో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, నాగర్‌కర్నూల్‌కు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయాల నిర్మాణాలు, మెడికల్ కళాశాల, మినీ ట్యాంక్‌బండ్‌తో పాటు నాగర్‌కర్నూల్ పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ తదితర పనులు చేపట్టినట్లు చెప్పారు. అదేవిధంగా ఎంజేఆర్ ట్రస్టు ద్వారా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిర్సవాడ గ్రామంలో కూడా కోట్ల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పించినట్లు చెప్పారు. ముఖ్యంగా రైతులను ఏ ప్రభుత్వం కూడా ఆదుకోలేదని, రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబట్టే సీఎం కేసీఆర్ రైతుల కష్టాలను గుర్తించి వారికి రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ, 24గంటల ఉచిత విద్యుత్, ఎంజీకేఎల్ఐ ద్వారా చెరువు, కుంటలు నింపడం, చెక్‌డ్యాంలతో భూగర్భ జలం పెరిగి వ్యవసాయ బోర్లలో నీటి ఊరట పెరగడంతో ఎకర, రెండు ఎకరాలు సాగు చేసే రైతులు కూడా పది నుంచి 30 ఎకరాల వరకు బీడు భూములను సాగు చేస్తూ ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వమే గిట్టుబాటు ధరకు నేరుగా రైతుల కల్లాలకు వచ్చి కొనుగోలు చేసి వారి డబ్బులను అకౌంట్లలో జమ చేయడం జరిగిందని వివరించారు. గతంలో రైతు గాని, సామాన్య ప్రజలు గాని ప్రమాదవశాత్తున మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకోడానికి అప్పటి ప్రభుత్వం, అప్పుడున్న నాయకులు కూడా వారి కుటుంబాన్ని ఆదుకోలేక పోయిన పరిస్థితులు ఉన్నాయని, సీఎం కేసీఆర్ ఒక కుంట భూమి ఉన్న రైతు మరణించినా రూ.5లక్షలు వచ్చేలా రైతుబీమా పథకాన్ని అమలు చేస్తున్నారని, ఇప్పుడు అన్ని వర్గాల పేదలను సైతం ఆదుకునేందుకు కేసీఆర్ బీమా పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, అభివృద్ధి చేసే వారిని గుర్తించి బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యార రమేశ్, ఎంపీపీ శ్రీదేవి, సర్పంచులు రమణ, రాజేందర్‌రెడ్డి, సువర్ణాబచ్చిరెడ్డి, ఇంధుమతి, అశోక్‌కుమార్, రామలక్ష్మమ్మ, మనోహర్‌రెడ్డి, జయమ్మ, భాగ్యమ్మ, ఎంపీటీసీలు రమేశ్‌రెడ్డి, నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, బచ్చిరెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు.



వల్లభాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

# మాజీ మంత్రి జూపల్లికి మతిభ్రమించింది..

- ఓటుతో బుద్ధి చెప్పాలి
- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

వీపనగండ్ల, నవంబర్ 23 : అప్పు చేయడం తప్పు కాదు.. కానీ అడ్డదారిలో అప్పు చేసి అక్రమ ఆస్తులను సంపాందించి కుర్చీ కోసం తహతహలాడుతున్న మాజీ మంత్రికి మతిభ్రమించి ఏది పడితే అది మాట్లాడుతున్నారని, అలాంటి వారికి కొల్లాపూర్ ప్రజలు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని సంపత్‌రావుపల్లి, వల్లభాపురంతండా, వల్లభాపురం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీరం మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆసరా, రైతులకు రైతు బంధు, రుణమాఫీ, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముభారక్, కేసీఆర్ కిట్టు వంటి దాదాపుగా వంద వరకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. రెండు యేండ్లు కరోనా కష్టాలు వచ్చినప్పటికీ అన్ని విధాలుగా ప్రజలకు తోడుగా ఉన్నాను. మిగిలిన మూడేండ్లలో కొల్లాపూర్ ప్రాంతానికి చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందు ఉన్న విషయాన్ని గమనించాలని కోరారు. రూ.147 కోట్లతో సింగోటం– గోపల్‌దిన్నే లింక్ పనులు ప్రారంభం చేసినట్లు చెప్పారు. ఎన్నికల తరువాత పనులు పూర్తి చేసి వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెళ్లి మండలాలకు సంబంధించిన భూములకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందన్నారు. తూంకుట నుంచి సంపత్‌రావుపల్లి మీదుగా నేరుగా జటప్రోల్ వరకు డబుల్ రోడ్డు నిర్మిస్తానన్ని హామీ ఇచ్చారు. సంపత్‌రావుపల్లి గ్రామంలో సొంత నిధులతో గుడి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా సంపత్‌రావుపల్లి గ్రామానికి చుట్టపక్కల గ్రామాలకు బీటీ రోడ్డు వేయించడం జరిగిందన్నారు. వల్లభాపురంతండా అభివృద్ధి కోసం నిరంతరం తోడుగా ఉంటానన్ని మాటిచ్చారు. మాదాసి కురుమ సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అసెంబ్లీలో మాదాసీ మదారీ కురుమల సర్టిఫికెట్స్ కోసం డిమాండ్ చేసిన బీరంను గెలిపించి కొల్లాపూర్ కోటపై గులాబీ జెండా ఎగురవేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ రామన్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, సర్పంచులు రామేశ్వర్‌రావు, అంజయ్యనాయక్, బీఆర్ఎస్ నాయకులు తేజరెడ్డి, దామోదర్‌రెడ్డి, సాయిరాం, శివ, కిరణ్ కుమార్‌గౌడ్, ఎల్లస్వామి, మహేశ్, వేణుమాధవ్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రగతినిచూ సి.. పట్టం కట్టండి

- రూ.5వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా..
- కాంగ్రెస్ స్కీములు చూసి ప్రజలు మోసపోవద్దు
- కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్




ఆమనగల్లు : ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, నవంబర్ 23 : బీఆర్ఎస్ సర్కార్‌తోనే గ్రామాలు, తండాలు అభివృద్ధి చెందాయని, మరింత ప్రగతి సాధించాలంటే కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టాలని కల్వకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆమనగల్లు మండలంలోని పులిగోనిపల్లితండా, సీతారాంనగర్‌తండా, కోనాపూర్, గేట్‌తండా, రాముసుంతల, పెద్దతండా, చిన్నతండా, ఆకుతోటపల్లి, గౌరారం, శెట్టిపల్లి, సింగంపల్లి, చెన్నంపల్లి, కొత్తకుంటతండా, శంకర్‌కొండతండా, మేడిగడ్డతండా, చింతలపల్లి గ్రామాల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాలు, తండాల్లోని మహిళలు, ప్రజలు బతుకమ్మలు, మంగళహారతులు పట్టి, డప్పు చప్పుల్లతో భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వచ్చిన తర్వాత గ్రామాలు, తండాలు ఎలా ఉన్నాయో ఒక్క సారి ఆలోచించాలని సూచించారు. నియోజకవర్గాన్ని ఇప్పటికే రూ.5000 వేల కోట్లతో అభివృద్ధి చేశానాని ఆయన గుర్తు చేశారు. దేశంలోనే రైతులకు 24 గంటల కరెంట్, రైతు బీమా, రైతు బంధు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన కొనియాడారు. 76 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం తోమ్మిదేండ్ల కాలంలో చేసి చూపించిన ఘనుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరగాలంటే అది బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. గిరిజనుల చిరకాల వాంఛ అయిన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కూడా కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో రూ.12,500 కోట్లు ఎస్టీ సబ్ ప్లాన్‌కు కేటాయించిందన్నారు. ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారి ప్రక్కనే రూ.2 కోట్లతో సేవాలాల్ గుడి నిర్మిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీనితోపాటు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ 10 ఎకరాల స్థలంలో రూ.65 కోట్లతో బంజరా భవన్ నిర్మించామని దానికి సేవాలాల్ భవన్ అని పేరు పెట్టామని ఆయన తెలిపారు. మరోమారు ఆశీర్వాధిస్తే నియోజకవర్గంలోని ప్రతి తండాలో సేవాలాల్ గుడి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో చూసి ప్రతి పక్షాలకు నిద్ర కూడా పట్టడం లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులు, వితంతుల పింఛన్ రూ.2016 నుంచి విడుతల వారీగా రూ .5016, వికలాంగల ఫించన్ రూ. 4,016 నుంచి రూ.6,016 కి పెంచుతామని ఆదే విధంగా సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా నిరుపేదలైన మహిళలకు రూ.3 వేల అందజేస్తామన్నారు. అన్నపూర్ణ పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డుల ఉన్న ప్రతి ఒక్కరికీ సన్నబియ్యం అందజేస్తామని, రేషన్‌కార్డున్న ప్రతిఒక్కరికీ రూ.5లక్షల కేసీఆర్ బీమా అందిస్తామని వివరించారు. ప్రచారంలో ఏఎంసీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అర్జున్‌రావు, ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, రైస,స అధ్యక్షుడు నిట్ట నారాయణ, సర్పంచులు లక్ష్మణ్, సోనా, ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత, మాడ్గుల మహిళ విభాగం అధ్యక్షురాలు చలికంటి అదిలక్ష్మీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, కోట శ్రీనివాస్, గుత్తి బాలస్వామి, కంబాలపల్లి రవి, నాయకులు కొమ్ము ప్రసాద్, తోట కృష్ణ, దేరంగుల వెంకటేశ్ తదితరులు ఉన్నారు.